158) శుద్ధవసంతం

ప॥ పరమాత్ముఁడొక్కఁడే పరమపావనుఁడుగన। పరిపూర్ణుఁడనెడియీభావమే చాలు॥

చ॥ హేయ మిందే దుపాదేయ మిందేది। బాయిటనే హరి సర్వపరిపూర్ణుఁడు।
సేయునెడ గుణభావజీవకల్పనము లివి। రోయఁజూచిన దనదుకాయమే రోఁత॥

చ॥ జాతి యిందే దమ్త్యజాతి యిందేది। జాతులన్నిటా నాత్మ సర్వేశ్వరుఁడు।
ఆతలను అంటుముట్టనెడిబావనలెల్ల। బాతిపడి యెఱుగనోపనివెలితే తనది॥

చ॥ తెలివిగలదాకా దెగనినుఱగ లివి। తెలిసినంతటిమీఁద దీరు సంశయము।
యిలలోన శ్రీవేంకటేశ్వరునికరుణచే। వెలసి యీజ్ఞానంబు విడువకు మననా॥